# మహాలయం

-తాటికోల పద్మావతి

'ఆరోజు మహాలయ అమావాస్య. పితృదేవతలకు తర్పణాలు వదిలేరోజు'. ముందురోజే కావలసినవన్నీ తెచ్చుపెట్టుకున్నాడు రమణారావు. ఉద్యోగ విరమణ చేసి రెండు సంవత్సరాలైంది. భార్య మాణిక్యాంబ చీకటితో లేచి తలారా స్నానం చేసి మడిగట్టుకుని నీళ్ళు పట్టింది. వంట చేయబోయే ముందు కూరలన్నీ తరిగి ఉంచింది. గారెల కోసం మినపప్పు నీళ్ళలో నానబోసింది.

"ఏమేవ్! రెండోసారి కాఫీ ఇస్తావా? స్నానం చేసి నేనూ మడికట్టుకుంటే నీకేదైనా సాయపడొచ్చు. ఆ నరసింహమూర్తిగారు మహాలయం పెట్టించడానికి పన్నెండు గంటలకొస్తానన్నాడు. ఈలోగా మనం వంట పూర్తిచేసుకుందాం."

"పన్నెండు గంటలకొస్తే కార్యక్రమమంతా ఎప్పుడు చేయిస్తాడండి? భోజనాలు చేసేటప్పటికి మూడు గంటలు దాటుతుంది. మీరు నిన్న రాత్రి కూడా భోజనం చేయలేదు. ఆ కాస్త ఫలహారంతో మధ్యాహ్నాం మూడింటివరకూ ఎలా ఉండగలరు? పెద్దబ్బాయిని రమ్మంటే సెలవు లేదన్నాడు. చిన్నవాడు క్యాంపుకి వెళ్ళాలన్నాడు. మీకూ, నాకూ, ఆ బ్రాహ్మడికి తప్ప వంట ఎంతమందికి చేస్తాం చెప్పండి. ఆ బ్రాహ్మడు వచ్చేలోగా నా వంట పూర్తయిపోతుందిలెండి, మీకెందుకు శ్రమ. ఇదిగో కాఫీ తాగండి. నేను వస్తా"నంటూ వంటగదిలోకెళ్ళి పనిలో నిమగ్నమైపోయింది మాణిక్యాంబ.

ఈలోగా మహాలయం పెట్టడానికి కావలసిన బియ్యం, నువ్వులు, ఆకులు, వక్కలు, జంధ్యాలు, చిల్లర డబ్బులు; పిండ ప్రదానం కోసం బియ్యపు పిండి, బెల్లం, ఆవుపాలు, పెరుగు, నెయ్యి, అరటిపళ్ళు వంటివన్నీ రెండు విస్తళ్ళలో సిద్ధం చేసుకున్నాడు రమణారావు.

పదకొండు గంటలకే నరసింహమూర్తి వచ్చారు. వస్తూనే "ఆ రామనాథం గారింట్లో ఏదో అవాంతరం వచ్చిందట. వాళ్ళింట్లో మహాలయం లేదన్నారు. అందుకనే మీ ఇంటికి త్వరగా వచ్చాను. ఇక్కడ పూర్తిచేసి, మరో రెండు ఇళ్ళల్లో చేయించాలి. సరే, రమణారావుగారూ, మీరిలా వచ్చి రాగి చెంబులో నీళ్ళు ఉద్ధరించి తీసుకోండి. నువ్వులు దగ్గర పెట్టుకోండి. ఆ దర్భ తీసుకుని ఇక్కడ ఉంచండి. జంధ్యాన్ని అపసవ్యంగా మార్చుకోండి" అన్నారు.

"మీకు పితృదేవతలందరి పేర్లూ గుర్తున్నాయిగా! వరుసగా చెప్పండి" అంటూ తద్దినం మంత్రాలు చదువుతూ బియ్యం పిండితో చిన్న చిన్న పిండాలుగా చేసి ఒక్కొక్కదాన్ని దర్భపుల్లల మీద పెట్టిస్తూ నువ్వులూ, నీళ్ళూ చేతిలోకి తీసుకుని ఒక్కొక్కరి పేరు వరుసగా చెబుతూ వాటిమీద నువ్వులు, నీళ్ళు వదలమన్నారు.

రమణారావుగారు ఆయన చెప్పినట్టు చేస్తున్నారు. మొదటగా తల్లి, తర్వాత తండ్రి, ఆ తరువాత పినతండ్రులు, తాత, ముత్తాతలు నాయనమ్మ, అమ్మమ్మలు, దగ్గరి బంధువులు- అందరికీ తర్పణాలు వదిలారు. చివరికి మిత్రులకు కూడా నువ్వులు, నీళ్ళు వదిలారు. అందరి గోత్రనామాలు చెప్పాడు.

"అయిపోయినారా, ఇంకా ఎవరైనా ఉన్నారా?

## కళాప్రియ నానీలు

బుల్లిపెట్టెలో / భూగోళమంత విషయం!
గ్రహంబెల్‌కు / కోటి దండాలు!
ఆయాసపడుతోంది / పట్టాలపై భారంగా!
రైలుబండి / నిండు చూలాలులా!
చెవిలో సెల్‌ఫోను
గుసగుసలా?
ఇద్దరు వ్యక్తులకు
కితకితలే!
భర్తాక పార్టీ
భార్యాక పార్టీ
ఎవరు గెలిచినా
అధికారం ఇంట్లోనే!
రోడ్లపై లారీల
మారథాన్ పోటీలు!
ఆదమరిస్తే
యమపురికే!

-కళాప్రియ

ఒకసారి గుర్తుతెచ్చుకోండి" అన్నారు నరసింహమూర్తి.

"చివరిగా రెండు పేర్లు చెప్పాలనుకుంటున్నానండి" అన్నాడు రమణారావు.

"త్వరగా చెప్పండీ"

"ఈ రెండు పిండాలు- ఒకటి మా ఆవిడది, రెండోది నాది. వీటికి కూడా తర్పణం వదిలించడ"ంటూ రమణారావు, మాణిక్యాంబల పేర్లతో పాటు గోత్రం ఋషులు చెప్పాడు.

"ఏమిటండీ! మీరు చేస్తున్నది చాలా తప్పు. బ్రతికుండగానే మీ తద్దినం మీరే పెట్టుకుంటారా! అది మీ కొడుకులు చేయవలసిన పని. మీరు చేయవలసింది కాదు. మీరు మీ తల్లిదండ్రులకు ఎలా పెడుతున్నారో, మీకు మీ కొడుకులు పెట్టాలి. అంతేగాని ఇది శాస్త్ర విరుద్ధమండి. ఇలా చేయకూడదు" అంటూ సున్నితంగా మందలించాడు నరసింహమూర్తి.

"ఇది శాస్త్ర విరుద్ధమే కావచ్చు. కాలం మారింది గదండి. కాలాన్నిబట్టి మనమూ మారాలన్నారు. మేము బ్రతికుండగానే ఎలా ఉన్నారని పలకరించడానికి కొడుకులకు తీరికలేదు. ఇష్టమైన వంట చేసిపెడదామనే ఓపిక కోడళ్ళకు ఉండదు. మీ చావు మీరు చావండని మమ్మల్ని వదిలేశారు. కనీసం పండగలు, పబ్బాలప్పుడైనా వచ్చి మాతో గడపడానికి వారికి సెలవు దొరకదు. ఏవో సాకులు చెబుతారు. వట్టప్పుడు రాకపోయినా కనీసం మా ఆరోగ్యం బాగాలేనప్పుడైనా వచ్చి పలకరించరు. ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించరు. ఏదో కొంత డబ్బు పంపి చేతులు దులుపుకుంటారు. ఆ డబ్బుతోనే మా అవసరాలన్నీ తీరిపోతాయా మీరే చెప్పండి" అని తనలోని ఆవేదనంతా వెళ్లగక్కాడు రమణారావు.

నరసింహమూర్తి విస్తుపోయి అలా చూస్తూ ఉండిపోయారు.

"రేపు మేం చచ్చిపోయాక వచ్చి తలకొరివైనా పెడతారో, లేదో. అప్పుడు కూడా సెలవు దొరుకుతుందో, లేదో. వారి ఇబ్బందులు వారికుంటాయి. కర్మకాండ, మాసికాలు, సంవత్సరీకాలు- ఇవన్నీ వారు చేయలేరు. ఏదో ఆరోజు మాపేరు మీదుగా హోటల్లో ఒకరికి భోజనం పెట్టిస్తే సరిపోతుందనుకుంటారు. కాలానుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకుంటున్నట్టే శాస్త్రాలనూ మార్చుకుందాం. బ్రతికుండగానే ఎవరి తద్దినం వారే పెట్టుకుంటే కొడుకులు పెట్టారా, లేదా అనే బాధ ఉండదు. మీరు మంత్రాలు చదవండి" అంటూ ఆ

## గాంధీ జయంతి

స్వతంత్రం తెచ్చిన / పెద్దాయన గదా మరి!
భారీగా గౌరవించటానికి
మందు షాపులు మూసేయండి!
ఆ దినం టార్గెట్ / మరుసటి రోజుకు పెంచండి!

## స్వతంత్రం

వీరులు / కష్టపడి తెచ్చిన
వెలుతురు పండు / కుళ్ళిపోతోంది-
పదిమందికది ఎరువు!
తొంబై మందికి కరువు!

## సద్దాం

ఓ వీరుణ్ణి / ఉరితీసి
పాతాళంలో పడేశారు! / వాళ్ళ మట్టిలో
ఓ మహా మందుపాతరను
వాళ్ళే విత్తుకున్నారు!

## గొబ్బెమ్మ

డబ్బు పేడతో / కులం కుంకుమతో
మతం పసుపుతో / అధికారం పూలతో
కులుకుతున్నావా!
ఇపుడు మెచ్చేవాళ్ళే / మధ్యాహ్నానికి
నిన్ను తొక్కుతూ పోతారు!

## ముప్పు

ఓట్ల ఎరువుకు / పరిపాలన 'వరి'
బాగా పండుతుందనుకొంటే
ప్రాంతీయవాదాలు / వరదలా వచ్చి
రైతు 'ఓటరు'ను ముంచేశాయి!

## పితృదేవుడు

అమ్మ చంద్రుడు! / నాన్న సూర్యుడు!
అమ్మ చల్లదనాన్నే
అందరూ పొగుడుతున్నారు కాని
పండే ఎండే గదా / వెన్నెలగా మెరిచేది!

## దాహం

సిటీ సెంటరులో / గజం కోటి రూపాయలట!
రేపు పోతే
ఆరడుగులు కావాలని / ఆరువేల ఎకరాలు
ముందుచూపుతో / కబ్జాచేస్తున్నాడట!

-డా॥ రావి రంగారావు

రెండు పిండాల మీద నువ్వులు, నీళ్ళు వదిలాడు రమణారావు.

లోపలి నుంచి బయటికొచ్చిన మాణిక్యాంబ చీరకొంగుతో కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ భర్తకేసి చూసింది.

"నేను చేస్తున్నది తప్పా? చెప్పు మాణిక్యం. రేపు మన కొడుకులు మనకి తద్దినాలు కూడా పెట్టలేని రోజులు వస్తాయి. ముందుగా మనమే పెట్టుకుంటే బాగుంటుంది. మనం బ్రతికుండగానే దానాలన్నీ ఇచ్చుకుందాం. వచ్చే నెలలో కాశీ వెళ్ళడానికి ఏర్పాట్లు చేయిస్తున్నాను. కాశీ, గయ, ప్రయాగలలో పిండ ప్రదానం చేస్తే ప్రతి సంవత్సరం ఆబ్దీకం పెట్టకపోయినా తప్పులేదట. అలాగే దశ దానాలూ– అంటే– చెప్పులు, గొడుగు, వెండి, బంగారం, శయన దానం, దుప్పట్లు, మంచం– ఇవన్నీ ఉన్నవాడికి దోచిపెట్టేబదులు లేని బీదవాడికి ఇస్తే పుణ్యం పురుషార్థం రెండూ దక్కుతాయి" అన్నాడు రమణారావు.

అప్పుడే గడపలోకి అడుగుపెట్టిన పెద్దకొడుకు సుందరం తండ్రి మాటలకు అదిరిపడ్డాడు. ఆ పలుకులు గుండెల్లో గునపాల్లా గుచ్చుకున్నాయి. వెంటనే కోపం కూడా వచ్చింది.

"మీ కొడుకులు మంచివాళ్ళు కాదు. మీకేమీ చెయ్యలేరని చెప్పుకుంటారా! అప్పుడు మేం చేస్తామో, చెయ్యమో ఇప్పుడే మీరెలా చెప్పగలరు" అని సూటిగా తండ్రిని ప్రశ్నించాడు సుందరం.

"ఇప్పుడు మీరు మమ్మల్ని సరిగా చూడటంలేదు కాబట్టి అలా అనుకోవలసి వస్తోంది. మేము పోయాక ఏం చేసినా అడగడానికి ఎవరూ ఉండరు. అసలు చెయ్యకపోయినా అడిగేవారే ఉండరు. అయినా ఈ ఆస్తి నా కష్టార్జితం. దీంతో నేను దానధర్మాలు చేస్తాను. చివరకు ఏమైనా మిగిలితే అది మీకే" అన్నాడు రమణారావు కొడుకు నుద్దేశించి.

"చివరిదాకా ఎందుకు నాన్నా. మాకు రావలసింది ఇప్పుడే ఇవ్వండి. రేపే భాగాలు పంచండి. తమ్ముడిని కూడా రమ్మని ఫోన్ చేస్తాను" అన్నాడు సుందరం.

"ముందుగానే ఆస్తి పంపకాలు చేసి మేము గుడిగోపురాల్లో, అనాథ శరణాలయాల్లో పడి ఉండాలా? అలా జరగడానికి వీల్లేదు. మీకు రెక్కలొచ్చే వరకూ పెంచి పెద్దచేశాను. చదువు చెప్పించాను. పెళ్ళిళ్ళు చేశాను. ఉద్యోగాలొచ్చాయి. సంపాదించుకుంటున్నారు. మీకు నేనివ్వాల్సిన అవసరం లేదు. పంతులుగారూ, మీరు పని కానివ్వండి" అన్నాడు రమణారావు.

నరసింహమూర్తి మిగతా కార్యక్రమం పూర్తి చేశాడు.

## ఆమె ఒక వేకువ

వేకువ రెక్కలు తొడిగిన
అనుభవాలు జలదరిస్తున్నాయి
ప్రపంచీకరణ పొదిగిన గాయానికి
పిల్లలు పక్షులై ఎక్కడెక్కడో వాలడం
ముసలితనం కురిసే వెన్నెల రోదనల్ని
నిత్యం జయించాల్సి రావడం
పనిమనిషిగా రూపాంతరం చెందడం
బతుకు పోరాట రహస్యాలను
విశదపరుస్తుంది.
తెల్లారే ఆలోచన కెరటాల్తో
ఇంటింటా ప్రత్యక్షమై
తళుకులీనే పాత్రలుగా
వెలుగు నింపుతుంది
చిట్టి జీతం
చిరాకు గుర్తులు సూదులై గుచ్చేస్తున్నా
ఆశను బిందెల్లో మోసుకొస్తూ
శల్యమైన భర్త జీవనయానం
కుక్కిమంచపు దగ్గులు
కళ్ళల్లో నింపుకొని
బతుకును ఢీకొనాల్సి వస్తోంది
క్షణాల్ని అలంకరిస్తూ
ఇల్లు ఊడ్చడం
జీవితాన్ని ఆశిస్తూ
బట్టలుతకడం
కరిగిపోయిన జ్ఞాపకాల మీద
ఏడ్వడం కంటే
విశ్వాసం ధిక్కరించనంత కాలం
మళ్ళీ మళ్ళీ మెరిసే పని వెంట
వాలటం
పోరాట పాఠాల్ని చిమ్మే
బుగ్గబావి ఆమె
వర్ధి శుష్క వేషధారులకు
ఆమె ఒక వేకువ.

–గవిడి శ్రీనివాస్

భోజనాలయ్యాక తమ్ముడికి ఫోన్ చేశాడు సుందరం. ఆ రాత్రికే ఆఘమేఘాల మీద వచ్చాడు శేఖరం.

"పండుగలకీ, పబ్బాలకీ రావడానికి సెలవు దొరకదు. ఆస్తి కోసం వచ్చారా" అన్నాడు రమణారావు.

"అదేంటి నాన్నా, అలా అంటారు. తండ్రి ఆస్తి పిల్లలకు కాక మరెవరికి?" అన్నారు కొడుకులు.

"మమ్మల్ని చూడాల్సిన బాధ్యత మీదేనని మరచిపోయారు. బాధ్యతల్ని విస్మరించిన మీకు ఆస్తిలో వాటా మాత్రం కావాలంటారు. అయినా ఇదేమీ తాత ముత్తాతల ఆస్తి కాదు మీకు పంచడానికి. ఇది నా కష్టార్జితం. నా తర్వాత మీ అమ్మకు చెందుతుంది. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే ఆ తరువాతే మీకు" అన్నాడు రమణారావు.

"అమ్మా నువ్వయినా చెప్పు నాన్నకి. ఇది అన్యాయం కాదా?" అన్నారు కొడుకులు.

"నాదేముంది, అంతా మీ నాన్నగారి ఇష్టం" అంది మాణిక్యాంబ.

కొడుకులిద్దరూ ముఖాలు మాడ్చుకుని వెళ్ళిపోయారు.

○ ○ ○

రమణారావు భార్యను తీసుకుని కాశీకి బయలుదేరే ప్రయత్నాల్లో పడ్డాడు.

"ఏమండీ, నాదొక కోరిక, వింటారా?" అంది మాణిక్యాంబ.


"ఏమిటో చెప్పు. నా కోరిక నువ్వు వినాలి. నీ కోరిక నేను తీర్చాలి" అన్నాడు రమణారావు.

"కొడుకుల పట్ల మన బాధ్యత మనం నిర్వర్తించాం. ఆస్తిని ఇద్దరికీ వ్రాశారు కదా. మరి వాళ్ళ కర్తవ్యాన్ని కూడా వాళ్ళనే నిర్వర్తించనీయండి. మనం చనిపోయాక కొడుకులే తలకొరివి పెట్టాలి. సంవత్సరానికోమారు వచ్చే ఆబ్దీకం వాళ్ళ చేతుల మీదుగా జరిగితేనే బాగుంటుంది" అంది మాణిక్యాంబ.

"నీకేనా ఆ కోరిక! నాకు మాత్రం ఉండదా. మన పిల్లలు మనల్ని అశ్రద్ధ చేస్తున్నారని బాధపడ్డా. అంతేగాని వారి మీద ప్రేమ లేక కాదు. నువ్వు చెప్పినట్టు ఆ కార్యక్రమాలు వాళ్ళకే వదిలేద్దాం. హాయిగా కృష్ణా రామా అనుకుంటూ కాలూ, చేయీ ఆడినప్పుడే పుణ్యతీర్థాలకు వెళ్ళివద్దాం" అన్నాడు రమణారావు.

మాణిక్యాంబ నవ్వుతూ భర్త వెంట బయలుదేరింది.

■



## బాపూజీ!

**కు**తంత్రాన్ని ఛేదించి
స్వతంత్రాన్ని సాధించి
త్యాగనిరతిని బోధించి
అమృత వర్షాన్ని కురిపించి
సర్వమత సమానత్వాన్ని ఆశించి
సమత మమతల్నందరికీ పంచి
కులమతాల అడ్డుగోడల్ని పెకలించి
అన్నపూర్ణ భారతం మనదని నినదించి
పరదాస్య శృంఖలాల్ని తెగతెంచి
సర్వమానవ శ్రేయస్సుకై అకుంఠితదీక్ష వహించి
పరమత సహనాన్ని పాటించి
పృథ్విలో అందరిచే
మన భారతమే గొప్పదనిపించి
నాటి మహనీయుల త్యాగఫలం
మనకందరికీ పంచి
నేడది అడకత్తెరలో పోకచెక్కై
ప్రజాస్వామ్యపు మేలి ముసుగై
గరీబోణ్ణి గరీబోడిగా
బడాసాబ్‌ను అమీర్‌గా చేసి
నడుపుతున్న మన నేతల తీరును చూసి
నిజంగా బ్రతుకు భయమనిపించి
గుండెలవిసేలా రోదించే మన నాయకుడు
మన భరత జాతి పిత
మన బోసినవ్వుల తాత
మన పరమ పిత గాంధీతాత
నేడు నిజంగా మనముందు లేనందుకు
ఆతడే పూజ్యనీయుడు
నిజంగా అతడే ధన్యుడు అతడే మహనీయుడు!

–దోసపాటి సత్యనారాయణమూర్తి